మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ప్రజా సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- జిల్లా దవాఖానలో రూ.5కే భోజన క్యాంటీన్ ప్రారంభం
- ఫతేపూర్‌లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



క్యాంటీన్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన రూ.5ల భోజనం క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి సహాయకులకు నాణ్యమైన ఆహారాన్ని కేవలం రూ.5కే భోజనం అందజేయడం జరుగుతుందని, భోజనం తయారు చేయడానికి రూ.28 ఖర్చు అవుతుంది , మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నుంచి రూ.23లను మహిళా సంఘాల సభ్యులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మంచి భోజనాన్ని ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి సహాయకులకు ఉపయోగించుకోవాలని ఆయన చెప్పారు. బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన గ్రామాలకు మహర్దశ ప్రారంభమైందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణ పథకం ద్వారా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ఫతేపూర్‌నుండి భవాని తాండా వరకు ఒక కోటి 75లక్షలతో,ఫతేపూర్ నుంచి వడ్డె గుడిసెలు వరకు రూ.90లక్షలతో నిర్మించనున్న బిటిరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి తాండాకు,ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటుచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సంపత్ కుమార్ సింగ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, నాయకులు శ్రీనివాస్ యాదవ్,గోవింద్‌యాదవ్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి : కలెక్టర్

**స్టేజీ1 అర్ఓ,ఏఆర్ఓ, స్టేజీ2 అర్ఓలకు శిక్షణ తరగతులు**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డుసభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్నివిధాలుగా సన్నద్ధంకావాలని కలెక్టర్ విజయేందిర సూచించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హన్వాడ,గండీడ్, సి.సి.కుంట,మూసాపేట, కోయిల్ కొండ, నవాబ్ పేట, కౌకుంట్ల, మహమ్మదా బాద్ మండలంలకు సంబంధించి గ్రామ పంచాయతీ ఎన్నికలకు నియమించిన స్టేజ్ 1 అర్ఓ, ఏఅర్ఓ, స్తేజ్ 2 అర్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీఎన్నికలనిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల కమిషన్. జారీ చేసిన నిబంధనలు, హ్యాండ్ బుక్‌లు అనుసరించి ఎన్నికలు నిర్వహణ చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటన అనుసరిస్తూ నోటిఫికేషన్ జారీ, నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిపిఅర్ఓ పార్థసారథి, సిఎంఒ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తిలో మంత్రి సీతక్క పర్యటన

- అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి సీతక్క
- మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఇండ్లు లేని పేదల కష్టాలు తీరనున్నా యి. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియం సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం ప్రారంభించి లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్. మలు రవిలు అందజేయనున్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు బీటీ రోడ్డు ప్రారంభోత్సవం, మధ్యాహ్నం 3 గంటలకు కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్స వ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీ పాల్గొంటారని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. లబ్ధిదారులందరు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# బర్డ్ ఫ్లూ అలర్ట్..



- బర్డ్‌ఫ్లూ పై ఉమ్మడి జిల్లాలో ఆందోళన
- పౌల్ట్రీ ఫారాల్లో అధికారుల తనిఖీలు
- ఆంధ్ర బార్డర్ చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తం
- జిల్లాలకు ఆంధ్ర నుంచి కోళ్ల సరఫరాపై నిషేధం
- ఉడికి ఉడకని, గ్రిల్ చికెన్ తింటే ప్రమాదమే
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

**మహబూ'బ్‌నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** బర్డ్ ఫ్లూ.. ఈ పదం వింటేనే మళ్ళీ జనాలు భయాందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ లక్షణాలతో కోళ్లు చనిపోయి నట్లు నిర్ధారణ కావడం మరింత ఆందోళన కలిగిస్తుంది. ఆంధ్ర ప్రాంతం నుంచి తెలంగాణలోకి రాకుండా కోళ్ల సరఫరాను అధికారులు అడ్డుకున్నారు. బార్డర్ చెక్ పోస్ట్‌ల వద్ద అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లాల్లోకి కోళ్ల సరఫరాను చేయకుండా నియంత్రిస్తున్నారు.

సరిహద్దులో అప్రమత్తం.. ఆంధ్రప్రదేశ్ లో లక్షల సంఖ్యలో కోళ్ల చావులకు బర్డ్‌ఫ్లూగా భోపాల్ హై సెక్యూరిటీ ల్యాబరేటరీ నిర్ధారించడం తో తెలంగాణలోను ఆందోళన మొదలైంది. ఆంధ్ర సరిహద్దు ఉన్న ప్రాంతాల్లో



మిడ్జిల్ మండలంలో పౌల్ట్రీ ఫారం లో తనిఖీలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

## తెలంగాణలోకి కోళ్లు సరఫరా కాకుండా తనిఖీలు చేస్తున్న అధికారులు

**ఇటిక్యాల,ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్‌లోని ఉభయ గోదావరి జిల్లాలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకి వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతుండటముతో అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలోకి లారీలలో కోళ్లను సరఫరా చేయకుండా నియంత్రించేందుకు వెటర్నరీ శాఖ అధికారులు, పోలీసులు మంగళవారం 44 నెంబర్ జాతీయ రహదారి పుల్లూరు టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి తెలంగాణలోకి లారీలలో కోళ్లను తరలించకుండా ఉండేందుకు గాను మంగళవారం వెటర్నరీ శాఖ అధికారులు. పోలీసులు కలిసి తనిఖీలు చేపడుతూ లారీలను అడ్డుకొని వెనక్కి పంపుతున్నారు.



పుల్లూరు టోల్ ప్లాజా వద్ద కోళ్ల లారీలను తనిఖీలు చేసిన అధికారులు. పోలీసులు

తెలంగాణ అధికారులు అప్రమత్తమయ్యారు. తాజాగా అలంపూర్ వద్ద సరిహద్దు ప్రాంతంలో తెలంగాణ అధికారులు కోళ్ల సరఫరాను అడ్డుకున్నారు.

**అసలు ఏంటి బర్డ్ ఫ్లూ...** వివిధ దేశాల నుంచి వచ్చే వలస పక్షుల్లో ఉండే వైరస్.. వాటి రెట్టల ద్వారా జలాశయాల్లోకి చేరుతోంది. అక్కడ నుంచి నీరు, ఇతర మార్గాల్లో కోళ్లకు సంక్రమిస్తోంది. నవంబరు, డిసెంబరు, జనవరి నెలల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటంతో కొన్నిచోట్ల వైరస్ ప్రభావం చూపింది. అక్కడ చనిపోయిన వాటిని పూడ్చిపెట్టకుండా.. బయటపడేయడంతోనే కోళ్లఫారాలకు చేరింది. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటే ఈ వైరస్ జీవించలేదని. ప్రస్తుతం రాష్ట్రంలోని అధికశాతం ప్రాంతాల్లో 34 డిగ్రీల పైనే నమోదవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

### పౌల్ట్రీ ఫారాలను తనిఖీ చేస్తున్నాం..

మండలాల వారీగా అధికారులు తనిఖీలతో నిర్వహిస్తున్నాం. ప్రతి పౌల్ట్రీ ఫారంలో నిర్వాహ కులకు సూచనలు, జాగ్రత్తలు చెబుతున్నాం. ఇప్పటివరకు జిల్లాలో ఎక్కడ బర్డ్ ఫ్లూ ఇబ్బంది లేదు.



*డా. బి. మధు సూదన్ గౌడ్, పశుసంవర్ధక శాఖ జెడి*

# బీడు బడ్డ భూములను మాగాణిగా మారుస్తాం

- ప్రతి ఎకరాల్లో పంటసిరులు పండాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నకు రుణ విముక్తి
- ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి,ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** బీడు బడ్డ ప్రతి ఎకరానికి సాగునీరు అందించి మాగాణిగా మార్చే బాధ్యత తనదని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లట్టుపల్లి,శాయిన్‌పల్లి, గంగారం పరిసర ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన మార్గాలను ఇంజనీర్ల బృందం బృందంతో పంట పొలాల వెంట తిరిగి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఎకరానికి సాగునీరు అంది సాగుకు జీవం రావాలని రెండు పంటలు పండి అన్నదాత కళ్ళల్లో



ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

ఆనందం చూడాలన్నారు. శాయిన్ పల్లి శివారు ప్రాంతంలో రైతులతోపాటు పాటు కాలువలను వెంబడి తిరుగుతూ సాగునీరు ఏవిధంగా తేవాలో ప్రత్యక్షంగా చర్చించారు. ఎర్రకుంట ఉర చెరువు నింపినట్లయితే కృష్ణా జలాలతో పాడి పంటలు పండుతాయి అని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తిమ్మారెడ్డి చెరువు రిజర్వాయర్ ను పరిశీలించి లట్టుపల్లి ప్రాంతానికి సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. చెరువు వద్ద లట్టుపల్లి రైతులతో చర్చించి వీలైనంత త్వరగా సాగునీరందేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గంగారం చెరువు అలుగు వద్ద కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద తండాలో నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని పరిశీలించి గిరిజనుల కోరిక మేరకు తన వంతు సహాయం అందిస్తానని చెప్పారు.రుణభారంతో బతుకుబారమై తలదించుకు బతుకుతున్న రైతన్నకు ఒకేసారి రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి రైతులకు రుణ విముక్తి కలిగించామని ఎమ్మెల్యే చెప్పారు.మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్‌ను - మిగతా2లో..

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

**నారాయణపేటటౌన్,ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** పేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చే దిశలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు పుట్టి ఈదప్ప, కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు బాల్‌రెడ్డి,శరణ్‌నాయక్,ఖాజామియాతోబాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణపై అధికారులతో సమీక్ష

- సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణ పనులు వేగంగా చేపట్టాలని, సాగునీటి ప్రాజెక్టులకు ఆటంకం లేకుండా సత్వరమే పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవిన్యూ,ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం నాగర్‌కర్నూల్‌జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని ఆర్డీఓలు నీటిపారుదల, ఆర్అండ్‌బి, జాతీయ రహదారుల అధికారులు,తహసిల్దార్ అధికారులతో సాగునీటిప్రాజెక్టులు, జాతీయ రహదారినిర్మాణం,కొరకు భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని తాడూరు,బిజినపల్లి, వెల్దండ, కల్వకుర్తి,తిమ్మాజీపేట,ఊరుకొండ,వంగూరుమండలాల్లో సేకరిస్తున్న భూసేకరణపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఇప్పటికే జిల్లాలో నిర్మాణా దశలలో చేపడుతున్న ఎత్తిపోతలపథకాలకు కావాల్సిన భూసేకరణ పనులను పెండింగ్‌లో లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్,కొల్లాపూర్‌నియోజకవర్గాలలో జాతీయ రహదారి కొరకు సేకరించాల్సిన భూమి వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ సూచించారు. జాతీయ రహదారి నిర్మాణం కొరకు సేకరించాల్సిన భూసేకరణ పనులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత తొందరగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ప్యాకేజీ 29,30ఇంకా సేకరించాల్సిన భూమి ఎంత ఉందో అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసు కున్నందున భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచిం చారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులుభాగంగా ప్యాకేజీ 29,30నాకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేయనున్నట్లు అందుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాకేజ్ 29,30లకు సంబంధించిన పనులు సర్వే స్టేజీలో పెండింగ్‌లో ఉండొద్దని సూచించారు. భూసేకర ణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్, మహబూబ్‌నగర్‌జిల్లా భీమా ప్రాజెక్ట్ భూసేకరణ అధికారి మధుసూదన్‌నాయక్,ఆర్డీఓ,నీటిపారుదలశాఖ అధికారులు, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల నిర్వహణ : జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**గద్వాల,ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** రాబోవు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణబాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్‌లతో శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ,గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ.తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు.ఈఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలను పూర్తిపారదర్శకంగా,నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తినిబద్ధతతో పనిచేయాలన్నారు.ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ,గుర్తుల కేటాయింపు,పోలింగ్,కౌంటింగ్‌వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా,పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభంకావాలని,అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి,ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు.అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి అతడితో పాటు ప్రతిపాదకుడు,మరోవ్యక్తి కలిపి గరిష్టంగా ముగ్గురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలో ప్రవేశం కల్పించాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనని ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని,ప్రతి అంశాన్ని అధికారికంగా పూర్తిగా పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని ఆదేశించారు.సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి,పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియను పూర్తి క్రమబద్ధంగా,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సిగ్ రావు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగేంద్రం, రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఓల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే ఉపేక్షించేది లేదు

- ఇసుక పర్యవేక్షణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
- దుందుభి వాగును పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**ఉప్పునుంతల,ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** ఉప్పునుంతలమండలంలో ప్రవహిస్తున్న దుందుభివాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని,ఇసుక పర్యవేక్షణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు నాగర్‌కర్నూల్‌జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్,జిల్లాఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లు హెచ్చరించారు.మంగళవారం మండలంలోని మొల్గర,పెద్దాపూర్, వంగూరుమండలం ఉల్పర గ్రామసమీపంలో ఉన్న ఇసుకరీచ్‌లను పరిశీలించారు.రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణాపై తీసుకున్నా నిర్ణయం రివ్యూపై జిల్లాకలెక్టర్ స్పందించి దుందుభివాగు నుంచి అక్రమఇసుక రవాణా జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని స్థానిక మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అక్రమ మైనింగ్ ద్వారా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమరవాణా కొనసాగిస్తే సహించేది లేదన్నారు,అక్రమ రవాణా నివారణకు డిఎస్పి పల్లెశ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేయడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.జిల్లాలో ఇసుకరీచులను ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి రెవెన్యూ, పోలీసు అధికారులు అందించిన ఓపెన్‌లు తీసుకున్న వారికి ఉదయం 9 గంటల నుంచిసాయంత్రం 5గంటలవరకు రవాణా - మిగతా3లో..



మొల్గర వద్ద ఇసుక రీచ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

## ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి

**ఆత్మకూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఆత్మకూరు ఉమ్మడి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఆత్మకూ రులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించా లంటూ మంగళవారం రోజు మండలంలోని మస్తీ పురం, వీర్లదిన్నె గ్రామాలలో ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న లక్షణాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వ హించారు. ఈసందర్భంగా ప్రభుత్వ కళాశాల లెక్చ రర్లో కురుమూర్తి తదితరులు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదు వుతున్న విద్యార్థిని విద్యార్థులను కలిసి ఉపాధ్యా య సిబ్బందికి కళాశాలలో చేర్పించే విధంగా చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నారని ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యను భేషిస్తున్న విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో వెళ్లకుండా ప్రభుత్వ కళాశాలలోనే చేర్చే విధంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.


ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తున్న కళాశాల సిబ్బంది

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మం డల పరిధిలోని గట్టు కాడిపల్లి గ్రామంలో వెలిసిన లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 8 నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళ వారం మాజీవ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో ఈ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశామని ఈ దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుందని, రాబోయే కాలంలో దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. అనంతరం దేవాలయ అర్చకులు స్వామివారి పట్టు వస్త్రాలతో నిరంజన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అంతకు ముందు మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకుడు గొడుగు సత్యం ఏర్పాటుచేసిన హర్ష మోటార్స్ మల్టీ బ్రాండ్ షోరూమ్‌ను సందర్శించారు. మంత్రి వెంబడి మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, మాజీ జెడ్పిటిసి సామ్యా నాయక్, వనపర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య పలు గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


మాజీ మంత్రిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

## భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

**ఆత్మకూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని శ్రీ చర్ల పరమేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఈ నెలలో ప్రారంభమవుతున్న సందర్భంగా మంగళవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ జాతర కమిటీ చైర్మన్ వెంకట నరసింహారావు తదితరులు కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పరమేశ్వర స్వామి జాతర ఏర్పాట్లకు గాను ప్రత్యేక కమిటీని నియమించిన సందర్భంగా భక్తులకు అన్ని వస్తువులు కల్పించి ఎలాంటి అసౌకర్యానికి తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కమిటీకి సూచించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వపరంగా తాము అన్ని విధాలుగా జాతర కమిటీకి సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ప్రధానంగా జాతర ప్రాంగణంలో విపరీతంగా కంపచెట్లు వేపుగా ఉన్న తరుణంలో వాటిని తొలగించి ప్రత్యేక డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ వెంకట్ నర్సింహారావు తో పాటుగా సభ్యులు మనివర్ధన్ రెడ్డి, దామోదర్, నాగేష్ , యాదగిరి, శెట్టి తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.


జాతర పనులను ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ శశిధర్

## రాజావలి ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల

**అమరచింత, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఈ నెల 14 నుంచి మూడు రోజులపాటు జరిగే హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా 414 వ ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర కాంగ్రెస్ కల్లు విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, అమరచింత ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ ,దర్గా కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 వ తేదీ శుక్రవారం రాత్రి వేంది దర్గాతో గంధోత్సవం, 15 వ తేదీ శనివారం ఉర్సు ఉత్సవాలు, చాదర్ ఊరేగింపు, హైదరాబాద్ వారిచే కవ్వాలి, 16 తేది ఆదివారం భారత్ ఫాతిహా, షాద్‌నగర్ వాస్తవ్యులు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున కులమతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఏడాది మాదిరిగా ఈ సారి కూడా రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, సాక్షి రఫీ, రఫీయోద్దీన్, అబ్దుల్, కాసిం, మోహిన్, ఖదీర్, తౌఫిక్, షేక్ పాషా, అశ్వక్, అక్షర టెక్నో స్కూల్ నాగేష్, పోసిరి విష్ణు, హనుమంతు నాయక్, సింగంపేట్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ విడుదల చేసిన దర్గా కమిటీ సభ్యులు

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అమ్మాలి

**మండల వ్యవసాయ అధికారి రవికుమార్**

**ఇటిక్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులను క్రిమిసంహారక మందులను అమ్మాలని అలాగే దుకాణాలలో అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ నమోదు చేయాలని ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ఫర్టిలైజర్ షాపుల యజమానులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఉదండాపురం, సాతర్ల గ్రామాలలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తనిఖీ చేశారు. ఇందులో ఈ పాస్ మిషన్ ద్వారా ఎరువుల సరఫరా స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేసిన ఎరువుల నిల్వల వివరాలు గోదాములలో ఉన్న ఎరువుల స్టాక్ నిల్వలను పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని ఎరువుల దుకాణాలలో 535 టన్నుల యూరియా, 48 టన్నుల డిఏపి, 91 టన్నుల పోటాష్, 1574 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ సూచించారు.


స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న అధికారి

## గద్వాల ఆసుపత్రిలో సదరం క్యాంపులు

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగ్‌రావు**

**గద్వాల, ఫిబ్రవరి ప్రభాతవార్త :** గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం, బుధవా రం, గురువారం, శుక్రవారాలలో క్రమంగా సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగుల సర్టిఫికెట్స్ కొత్తవి, రెన్యువల్ కొరకు వికలాంగులు ముందుగానే మీ సేవ కేంద్రాలలో ఈ నెల స్లాట్ బుకింగ్ చేసుకోవాలనీ, నిర్ణయించిన తేదీల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రికి హాజరు కావాల్సిందిగా కోరారు. హాజరైన వారికి అదేరోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 18,25 తేదీలలో కంటి, శారీరక, మానసిక వికలత్వం గల వారికి, 12, 19 శారీరక వికలత్వం, శారీరక మానసిక వికలత్వం గల వారికి 14,21,28 తేదీలలో చెవిటి ,మూగ వికలత్వం గల వారికి ఈ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ప్రకటనలో తెలియజేశారు.

## ఆత్మకూరులో ముమ్మరంగా వైద్య పరీక్షలు

**ఆత్మకూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి వైద్య పరీక్షలను మంగళవారం రోజు మున్సి పల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణం లో వైద్య సిబ్బంది రెండు, మూడవ వార్డుల్లో వైద్య పరీక్షలు నిర్వహించా రు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ 30 ఏళ్లకు పైబడి ఉన్న ప్రతి మహిళ, పురుషుడు ప్రభుత్వం నిర్వహించనున్న బీపీ, షుగర్ పరీక్షల ను విధిగా చేయించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం ఆరోగ్యానికి ఇస్తున్నటువంటి ప్రాధాన్యతను గుర్తిం చి పట్టణంలోని 10 వార్డులలో గల ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు స్వచ్ఛం దంగా ముందుకు రావాలని ఇందుకు సంబంధించి వైద్య సిబ్బంది ప్రతిరోజూ ఒకటి లేదా రెండు వార్డుల్లో పర్యటించి పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బందితో పాటుగా ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

# గ్రామాల రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** హైబ్రిడ్ యన్యూటి మోడల్ ప్రోగ్రాం (హెచ్ ఏ ఎం) కింద జిల్లా కేంద్రం నుంచి హైవే రోడ్డు, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు లేని గ్రామాలకు బి.టి రోడ్లు వేయించడం, ఉన్న రోడ్లను మరింత అభివృద్ధి పరిచేందుకు హైబ్రిడ్ యాన్యూటి మోడల్ ప్రోగ్రాం రూపొందించడం జరిగిందన్నారు. 15 సంవత్సరాల పాటు నిర్వహణతో కూడిన రోడ్ల అభివృద్ధికి వనపర్తి జిల్లా నుంచి సైతం ప్రతిపాదనలు పంపాల్సి ఉన్నందున ప్రాముఖ్యానుసారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆర్ అండ్ బి కింద వనపర్తి కొత్తకోట రోడ్డును కొత్తకోట వరకు నాలుగు వరసల రోడ్డు, వనపర్తి నుంచి వయ బిజినేపల్లి మీదుగా జడ్చర్ల రోడ్డును నాలుగు వరసల రోడ్డు గా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి పెబ్బేరు రోడ్డు, రాజనగరం నుంచి పెద్దమందడి ఉన్న రోడ్డు ను రెండు వరసల రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మిగిలిన రోడ్లను సైతం అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి గ్రామ పంచాయతీ నుండి మండలానికి బి.టి రోడ్డు అనుసంధానం లేని పెబ్బేరు మండలం రాంపూర్ నుంచి రామమ్మ పేట, కనిమెట్ట నుంచి పాత జంగమాయపల్లి వరకు 7.30 కి.మీ రోడ్డును బి.టి. గా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల నుండి మండల కేంద్రాలకు ఉన్న రోడ్లను మరింత మెరుగుపరచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, డీ. ఈ లు సీతారామ స్వామి, తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

# బీచుపల్లి గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చెయ్యాలి

**ఇటిక్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేసి అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పాఠశాల కిచెన్, డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశీలించి, పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంతో పేరుగాంచిన బీచుపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, ముఖ్యంగా మహిళా టీచర్లను ప్రిన్సిపాల్ వేధిస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు గాను గత కొన్ని రోజుల క్రితం బీచుపల్లి గురుకుల విద్యార్థులు కాలినడకన 16 కి.మీ నడుచుకుంటూ వెళ్లి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాకొద్దు అంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఉన్నతాధికారులు అతనిపై ఎలాంటి చర్య తీసుకోకుండా కొనసాగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కీచక ప్రిన్సిపాల్ టీచర్లను వేధింపులకు గురిచేయడమే కాక పాఠశాలలోని పాత ఫర్నిచరుతో పాటు పచ్చని చెట్లను సైతం అమ్ముకున్న ఘనుడని మండిపడ్డారు. ఇలాంటి కీచక ప్రిన్సిపాల్ గతంలోనూ రెండు సార్లు సస్పెండ్ అయ్యాడని, అయినా కూడా తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో మౌలిక వసతులు కూడా సరిగా లేవని, విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించారు కానీ వాటికి నీటి సౌకర్యాన్ని కల్పించకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయని పక్కనే ఉన్న కృష్ణానది నుండి లిక్కర్ కంపెనీకి నీళ్ళు ఇస్తున్న ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యాలయానికి తాగునీటిని ఇవ్వకపోవడం దారుణమన్నారు. అల్లంపూర్ నియోజకవర్గానికి చెందిన స్థానిక ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డిలు ఇంతవరకు గురుకుల పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవన్నారు. కూరగాయలు కడగకుండానే కట్ చేసి విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ను కలిసి తక్షణమే ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, నాయకులు వివి గౌడ్, వనం తిరుపతయ్య యాదవ్, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, దేవర శివ, నాగరాజు యాదవ్, బోయ ఈదన్న, తెలుగు నాగరాజు, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.


బీచుపల్లి గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రాచాల యుగంధర్ గౌడ్

# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం : జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** విద్యార్థులకు కంటిచూపు సరిగా ఉన్నప్పుడే చదువుపై చక్కగా దృష్టి కేంద్రీకరించగలరని, అం దుకోసమే జిల్లాలోని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జడ్పీ ప్రభుత్వ బా లుర పాఠశాలలో విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు సమస్యలు ఉన్నవారికి ఉచి తంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుపై దృష్టి సాధించాలంటే, కంటి చూపు ఎంతో కీలకమని అ న్నారు. కంటిచూపు సరిగా లేకపోతే చదువుపై దృష్టి కేంద్రీకరించక, పరీక్షల్లో రాణించలేకపోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 300 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 30 వేలకు పైగా మంది విద్యార్థు లకు జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో దాదాపు 2 వేల మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించిన్నట్లు చెప్పారు. అలా సమస్యలు గుర్తించిన వారిలో 946 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ.. విద్యార్థులు కంటిచూపు సరిగా ఉన్నప్పుడే బాగా చదవగలరని భావించిన కలెక్టర్ తన నిధుల నుంచి ప్రత్యేకంగా విద్యార్థుల కోసం ఉచితంగా కళ్లద్దాల పంపిణీ కా ర్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షల్లో బాగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, బాలుర పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

# కమిటీ సిఫార్సులను సవరించాలి : కన్వీనర్ పొర్ల నర్సింహ మాదిగ

**మక్తల్‌టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉత్తమ్ కుమార్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పాటుచేసిన న్యాయకమిషన్ అయిన రిటైర్ హైకో ర్టు విశ్రాంతన్యాయమూర్తి జస్టిస్‌షమీమ్ అక్తర్ ఎస్సీరిజర్వేషన్ వర్గీక రణ సిఫారసులను సవరించాలని ప్రభుత్వానికి మాదిగ రిజర్వేషన్ సాధన సంఘీభావ కమిటీ కన్వీనర్ పొర్ల నర్సింహ విజ్ఞప్తి చేశారు. మక్తల్‌లో విశ్రాంతి భవనం (ఐబి)లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. జస్టిస్ షమీమ్‌అక్తర్ ఇచ్చిన నివేదికలో పొందుపరిచిన గ్రూప్‌ల వారిగా పొందుపరిచిన ఎస్సి ఉపకులాలు జాబితాశాస్త్రీయంగా ఆమో ద యోగ్యమైన విధానంలో లేదని, గతం నుండి డిమాండ్ చేస్తున్న మాదిగల వాటా ఈ నివేదికలో లేదని ఒక తరగతిలో ఉప కులాల వెనుకబాటు మరో తరగతిలో జనాభా దామాషా ప్రకారం కేటాయించడం సరైంది కాదని సామాజిక రిజర్వేషన్ల స్ఫూర్తి ఈ నివేదిక లో కొరవడింది అని దుయ్యబట్టారు. షెడ్యూల్ కులాలలో కొన్ని సంపన్న కులాలు ఈ నివేదికను ప్రభావితం చేసి మరల సమస్య సున్నితంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాల వాటాను ప్రభుత్వం 17 శాతానికి పెంచి అందులో 11 శాతం రిజర్వేషన్లు మాదిగలకు కల్పించాలి అని ఈ సమస్య శాసన సభ్యులు వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి వివరిస్తామని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్షడప్పులు కార్యక్రమ పిలుపును గౌరవించి సంయమనము పాటిస్తూ అన్ని విధాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా ఉంటామని విలేకరులసమావేశంలో అభిప్రాయ పద్దారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జె. నర్సిములు, పోస్ట్ రాజు మాదిగ, నవీన్ కుమార్ మాదిగ, తల్వార్ నరేష్ మాదిగ, నర్సింహ మాదిగ, రాము, చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కన్వీనర్ పొర్ల నర్సింహ మాదిగ

# జమ్ములమ్మ జాతరలో భక్తుల జేబులకు చిల్లులు

**టెంకాయల అమ్మకంలో గోల్ మాల్.. అధిక ధరలకు కల్లు విక్రయాలు..**

**గద్వాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** జములమ్మ జాతరలో జత టెంకా యలకు రూ.120ల ధర నిర్ణయించారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జములమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ జాతరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు తెలంగాణ, ఏపీ, కర్ణాటక నుంచి సుమారు లక్షలమంది భక్తులు హాజ రై అమ్మవారిని దర్శించుకొని నగదు, వస్తు రూపేనా కానుకలు సమ ర్పించుకుంటారు. ఈ జోగులాంబ గద్వాల జిల్లాలో దాదాపు 255కు పైగా గ్రామాలున్నాయని వారు అమ్మవారిని ప్రతి ఒక్కరూ తమ ఇం టి ఇలవేల్పుగా కొలుస్తుంటారని, అయితే జములమ్మ జాతరలో ప్రముఖంగా అమ్మవారికి అర్పించే వాటిలో ప్రముఖంగా టెంకాయ లు, కల్లు వీటిని నైవేద్యంగా చెల్లిస్తుంటారు. దీనిని ఆసరాగా చేసుకొ ని టెండర్లు వేసిన కొందరు వ్యాపారులు ఇష్టారీతిన ఎక్కువరేటుకు అమ్ముతున్నారని పలువురు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ జాతరకి సుమారు రూ.కోటి ఆర్జన ధ్యేయంగా అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీనిపై సంబంధిత ఆలయ అధికారి ఈఓ స్పందించక పోవడం పలు అనుమానాలు తావిస్తోందని. వెంటనే ఆలయ అధికారులు స్పందించి అధిక ధరలకు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని, జాతరకు వచ్చే భక్తులకు ఆరోపిస్తునాన్నరు.


జమ్ములమ్మ జాతరలో కల్లు విక్రయాలు

# ఇథనాల్ పరిశ్రమ రద్దుకు గ్రామస్తుల రిలే నిరాహార దీక్షలు

**ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిశ్రమ రద్దుకు కృషి చేసా.. ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గ్రామస్తులకు హామీ**

**ఇటిక్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామం శివారు వద్ద ఏర్పాటు చేసే ఇథనాల్ పరిశ్రమను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ పరిశ్రమ సమీప గ్రామాల ప్రజలు 20 రోజులగా దీక్షలు చేపట్టారు. ఇన్ని రోజులుగా గ్రామాల పరిశ్రమ రద్దు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వ ర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తుండగా ఆ గ్రామాల ప్రజల ఆవేదనను దృష్టిలో పెట్టుకుని ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను కలిసి వారి ఆవేదనను వారు దృష్టికి తీసుకుపోగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు కాకుం డా రద్దు చేయించేందుకు కృషి చేస్తానని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ వారికి భరోసా కల్పించడంతో వారు శాంతించారు. దీంతో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమా ర్ ఆదేశాల మేరకు మంగళవారం రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు అల్లంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, రాజోలి మండల తాహ సిల్దార్ రామ్మోహన్, శాంతినగర్ సిఐ టాటా బాబు, ఎస్సై జగదీశ్వర్, ఆర్ఐ చంద్రకాంత్, జిల్లా డిసిసి కార్యదర్శి బాబురావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దస్తగిరి తదితర కాంగ్రెస్ నా యకులు అక్కడికి చేరుకొని రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను తాత్కాలికంగా విరమింప చేశారు. పరిశ్రమను పూర్తిగా రద్దు చేయించాలని అంతవరకు వారి హామీ మేరకు తాత్కాలికంగా రిలే నిరాహార దీక్ష విరమింప చేస్తున్నట్లు వ్యతిరేక పోరాట కమిటీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు దేవదాసు, యువరాజు, బాబురావు, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ ప్రకాష్ యోనా తదితరులు ఉన్నారు.


నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు

## బ్లడ్ గ్రూప్, హిమోగ్లోబిన్ నిర్ధారణ శిబిరం

**జడ్చర్ల,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** జడ్చర్లలోని డా.బూర్గుల రామ కృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల, సూ క్ష్మజీవ శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో సంయుక్తం గా బ్లడ్ గ్రూప్ హిమో గ్లోబిన్ పరిమాణాల నిర్ధా రణ శిబిరాన్ని మంగళవా రం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.డి నర్మద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మ జీవ శాస్త్ర విభాగ విద్యా ర్థులు కళాశాలలోని వి ద్యార్థులకు, అధ్యాపకులకు బ్లడ్‌గ్రూప్ హీమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణపరీక్షలను నిర్వహించారు. ఈకార్యక్రమం వల్ల విద్యార్థులు తమ బ్లడ్‌గ్రూప్‌ని తెలుసుకోవడం, హీమోగ్లోబిన్ శాతం తెలుసుకో వచ్చన్నారు. శిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించి వారిలో సుమారుగా 30మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి డా.ఏ. మాధురి, ఎన్ఎస్ఎస్‌యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. బి.సదాశి వయ్య, ఎల్.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.


శిబిరాన్ని ప్రారంభిస్తున్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.డి నర్మద

## గురుకుల ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

**ఆత్మకూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందేందుకుగాను నా లుగవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆత్మకూరు పట్టణంలోని లిటిల్ పవర్ కోచింగ్ సెంటర్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు గా కోచింగ్ డైరెక్టర్ మీర్జా అత్తర్ బేగ్ విలేకరులకు తెలిపారు. 4వ తరగతి నుండి 5వ తరగతిలో గురుకుల ప్రవేశ పరీక్ష కోసం ప్ర భుత్వం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు మండలంలోని ప్రభు త్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న వికలాంగులు, దివ్యాంగులకు అంతేకాకుండా అనాథ పిల్లలకు సైతం ఉచిత శిక్షణ అందించి సీటు సంపాదించే విధంగా తమ వంతు కృషి చేసేందుకు ఏర్పా ట్లు చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు వినియోగిం చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## రంగరాజన్ పై దాడి సరైనది కాదు

**బిజెపి నాయకులు గోవర్ధన్ గౌడ్**

**ధన్వాడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చేయడం సరైనది కాదని ధన్వాడ మండల బిజెపి సీనియర్ నాయకులు లంకాల గోవర్ధన్ గౌడ్ ఖం డించారు. రామరాజస్థాపన రాజ్యాంగబద్ధంగా జరగాలన్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని లంకల గోవర్ధన్ గౌడ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈదాడి ఒకవ్యక్తిపై కాదని, ధర్మ పరిరక్ష ణపై జరిగిన దాడిగా భావించాలన్నారు. ప్రభుత్వం చర్యలు తీసు కొని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.

## ఆత్మకూర్ మండల ఓటర్లు 31,269

**ఆత్మకూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలంలో జనవరి 25 వ తేదీ నాటికి నమో దైన ఓటర్ల సంఖ్య 31 వేల 269 గా ఉందని ఆత్మకూర్ తహశీ ల్దార్ షేక్ చాంద్ పాషా విలేకరులకు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం రోజు పట్టణంలోని తహశీల్దార్ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 35 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అందులో తూంపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో అతి తక్కువ ఓటర్లు 645 ఉన్నట్లుగా ఆయ న తెలిపారు. మండలంలోని మొత్తం ఓటర్ల సంఖ్యకు గాను పురుషులు 16593 కాగా ,మహిళా ఓటర్లు 15151 నమోదు చేసినట్లుగా తహశీల్దార్ వెల్లడించారు. ప్రభుత్వం త్వరలో చేపట్ట నున్న స్థానిక సంస్థల ఏర్పాట్లకు గాను తాము అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.

## బీడు బడ్డ భూములను మాగాణి మారుస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం..

పరిశీలించి, పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని రైతాంగానికి సరిపడా సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి సాగునీటి పంపింగ్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట ఈఈ పార్థసారథి డిఇ వరప్రసాద్ జేఈ శివరాం పిఎసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి మాజీ సర్పంచులు అమృత్ రెడ్డి, తిరుపతయ్య, అవంతి శంకర్, మిద్దె రాములు, హరీష్ రెడ్డి, నగేష్ మోహన్ రెడ్డి మల్లేష్ రాజేందర్ రెడ్డి, బసవ రెడ్డి, వీరేష్, కత్తె ఈశ్వర్, మాన్య నాయక్, గోవింద్ నాయక్, దేనియ, రామచందర్, బాలపీర్, మధుసూదన్ రెడ్డి ,పాష, వెంకటేష్ గౌడ్ ఉన్నారు.

## వ్యవసాయ ఉత్పాదకతపై విద్యార్థులకు అవగాహన

**జడ్చర్ల, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** వృక్షశాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సంయుక్తంగా సంస్థాపిత సందర్శనలో భాగంగా జడ్చర్ల పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, భూసార పరీక్ష కేంద్రం జడ్చర్ల కేంద్రాన్ని బి.ఎస్సీ తృతీయ సంవత్సర విద్యార్థులు సందర్శించారు. మృత్తిక గుణాలు, పోషక విలువలు, వ్యవసాయ ఉత్పాదకతపై అవగాహన పెంపొందించడానికి ఈ సందర్శన ఉపయోగపడుతుందని వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.డి. నర్మద ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే, మృత్తిక పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, సుస్థిర వ్యవసాయ విధానాల గురించి ప్రయోగ అనుభవం పొందేందుకు ఇది సహాయపడుతుందని రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. రుకియా భాను తెలియజేశారు. ఎడిఎ గ్రేస్ ఎవాంజలి, ఏఓ లావణ్య, రేవతి, ప్రత్యూష, ఏఈఓ షరీఫ్,నాగన్న, సీతారాంలు వివిధ నేలలలో నిర్వహించే భూసార పరీక్షలకు నమూనాను సేకరించే విధానము, వివిధ భూసార పరీక్షలను ప్రత్యక్షంగా ప్రయోగపూర్వకంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్శన ఫలితంగా విద్యార్థులు తమ పంట నేలల భూసార పరీక్షల అనుభవాన్ని ప్రత్యక్షంగా పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్.వెంకటేశ్వర్లు ఏ.రజిని, కె.లత 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


భూసార పరీక్షలను ప్రత్యక్షంగా ప్రయోగపూర్వకంగా విద్యార్థులకు తెలియజేస్తున్నదృశ్యం

## రైతులకు వరి బోనస్‌ను తక్షణమే వేయాలి

**కోయిలకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వరి బోనస్‌వేయాలని మండలంలోని కొత్లా బాద్ గ్రామ రైతు రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు అమ్మకుండా బోనసు కు ఆశపడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తెచ్చి అమ్మితే ఇంత వరకు వరి బోనస్ వేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్, హైదరాబాద్ సివిల్ సప్లై అధికారులను కలిసి విన్నవించిన ఫలితం లేదన్నారు. ప్రభుత్వ మాయ మాటలతో రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులకు నేటి వరకు రుణమాఫీ పూర్తిగా మాఫీ కాలేదు అన్నారు, రైతు భరోసా అందడం లేదన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పట్ల ప్రేమతో వ్యవహరించి వరికి బోనస్, రైతు భరోసా, రుణమాఫీ వెంటనే వేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


విద్యార్థులతో ఉపాధ్యాయులు

**కోయిలకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వింజమూరు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒకరోజుతరగతి గదులలో చక్కటి పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారడంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలలో మొత్తం 25 మంది ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన అందించారు. జిల్లా కలెక్టర్‌గా శిరీష, జిల్లా విద్యాశాఖ అధికారిగా గద్వాలశివ, మండల విద్యాధికారిగా మహేష్, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా శృతి, తదితర విభాగాలకు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్య బోధన గావించారు. తరగతి గదులలో చక్కటి పాఠ్యాంశాలను బోధించిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజేందర్ అభినందించి బహుమతులను ప్రధానం చేశారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు అందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత, విజయలక్ష్మి, లలితారాణి, సంధ్యారాణి, మొగులయ్య తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తప్పవు

**●వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠినచర్యలు తప్పవని ఎస్పీ రావుల గిరిధర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇక్కడ ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ (పిడిపిపి) చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం (మెన్స్ అండ్ మీనరల్ అక్ట్) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి ప్రభుత్వ అనుమతులున్నవారికి మాత్రమే ఇసుకరవాణా చేయడానికి, విక్రయించేందుకు హక్కు ఉందని, ఇతరులెవరైనా ఇసుక రవాణాకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా గురించి ప్రజలు సమాచారం అందించాలని, 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6303923200 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమ రవాణాఅక్రమ డంపింగ్ చేసేవారిపై చట్ట ప్రకారంకేసులునమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

**మక్తల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఏఎంసి వైస్ చైర్మన్ గణేష్ కుమార్ మంగళవారం అందజేశారు. పంచదేవపహాడ్‌కు చెందిన గోవర్ధన్ గౌడ్ కు రూ.60వేలు, కట్ట సావిత్రమ్మ కు రూ.60వేలు, పసుపులకు చెందిన డ్రైవర్ రాములుకు రూ.60వేల విలువగల చెక్కులను ఆయన అందజేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్, నాగరాజు, శివకుమార్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రావెల్ రోడ్డు

**నవాబుపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** నవాబుపేట మండల కేంద్రంలోనీ ఎన్ఎస్ కాలనీ వాసుల కోరిక మేరకు నవాబుపేట జెకే డెవలప్‌మెంట్ కమిటీ పర్యవేక్షణలో కాలనీవాసులకు జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో మనం పోయించి జెసిబి తో(గ్రావెల్) రోడ్డు వేయడం జరిగింది. కాలనీవాసులు జెకె ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సేవలో జెకె ట్రస్ట్ తన వంతు సాధ్యమైనంతవరకు గ్రామ అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా జెకె ట్రస్ట్ అధ్యక్షులు తెలిపారు. కార్య క్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్ నవాబుపేట మండల వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి, నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు, నవాబుపేట డెవలప్‌మెంట్ కమిటీ వైస్ చైర్మన్ టంకర నిరంజన్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ పుట్టి మహేష్, జేకే ఆఫీసు ఇంచార్జ్ నాగలింగం, జేకే ట్రస్టు ప్రచార కార్యదర్శి మల్లెపాగ నరేష్, టిఆర్ఎస్ మండల నాయకులు బంక నర్సింలు, టిఆర్ఎస్ మండల నాయకులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


గ్రావెల్ రోడ్డు వేస్తున్న దృశ్యం

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

**బిజినేపల్లి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతా రోడ్లకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యేలు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, తుడి మేఘ రెడ్డి అన్నారు. గౌరారం నుండి వనపర్తి జిల్లా ,ఖిల్లా ఘణపురం మండలం సల్కెలాపురం గ్రామం వరకు 2.25 కోట్ల రూపాయలతో బీటీ రోడ్ నిర్మాణ పనులకు ఇరువురు ఎమ్మెల్యేలు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడు తూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తండాకు రోడ్డు మార్గం వేసే బాధ్యత తాను తీసుకున్నానని చెప్పారు. రోడ్డు మార్గం సరిగా ఉన్నప్పుడే ఆ ప్రాంతాలు అని రంగాల్లో అభివృద్ధి చెందుతాయిఅన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి అలాగే ప్రభుత్వంలో రైతుభరోసా పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి వారి బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేస్తుందని ఎవరు అధైర్య పడకూడదని అన్నారు. ఎమ్మెల్యే మేఘరెడ్డి మాట్లాడుతూ రెండు జిల్లాలను కలిపే విధంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధి పరచడం తమ బాధ్యత అని, ప్రాంతాలను కలుపుతూ వేసిన రోడ్ల దూరాలను దగ్గర చేస్తూ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడుతాయని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతోఈ ప్రాంతంలోని వాహనదారులకు, ప్రయాణికులకు కష్టాలు తీరినట్లేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిశెట్టి వెంకటస్వామి అమృత్ రెడ్డి కత్తె ఈశ్వర్ గోవింద నాయక్, మల్లికార్జున్ రెడ్డి, సాయి చరణ్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యేలు

# మూర్ఛ వ్యాధిపై అపోహలొద్దు

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** వ్యాధిగ్రస్తులు మూర్ఛ వ్యాధిపై అపోహలు పెట్టుకోవదని, ఎలాంటి మూర్ఛ వ్యాధినైనా నయం చేసుకోవచ్చుని డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రఘు పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యశాల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఏ ఐ జి హాస్పిటల్ హైదరాబాద్ వారు ఉచిత మూర్ఛ వ్యాధి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు సామల, డాక్టర్ వంశీకృష్ణ కోనేరు, మాట్లాడుతూ ఉచిత మూర్ఛవ్యాధి శిబిరంలో వందమందికి పైగా పరీక్షలు చేయించుకున్నారని, మూర్ఛ వ్యాధి అనేది ఒకరి నుండి మరొ కరికి సంక్రమించే వ్యాధి కాదని తెలిపారు. మూర్ఛ వ్యాధి వచ్చినవారు సరైన మందులు వాడుతూ తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన వ్యాధిని నిర్మూలించుకోవచ్చునని వారు సూచించారు. ఈ వ్యాధిని అప్పుడే పుట్టిన పసికందుల నుండి వివిధ వయసుల గల వారికి కూడా ఆపరేషన్ ద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. మెదడులో ఒక నిర్దిష్టమైన భాగంలో మూర్ఛ వ్యాధికి సంబంధించిన సమస్య ఉంటే దానిని ఆపరేషన్ ద్వారా తొలగించవచ్చునని అన్నారు. గ్రామీ ణ ప్రాంతాలలో మూర్ఛ వ్యాధి పై ప్రజలకు అవగాహన లేక పోవడం వలన ఎంతోమంది మూర్ఛ వ్యాధితో చిన్న వయ సులోనే ప్రాణాలు కోల్పోవడం వంటివి జరుగుతున్నాయని, ముఖ్యంగా ఈ వ్యాధికి సరిగ్గా నిద్ర లేకపోవడంఅదేపనిగా మద్యం సేవించడం, ఉన్నపలంగా మానేయడం,కొన్ని రోగ నిరోధక మందులు వాడడం వంటి చేర్యాల వలన మూర్ఛ వ్యాధి రావడానికి అవకాశాలు ఉన్నట్లు వారు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యశాల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు ప్రతినెల మొదటి, మూడవ శుక్రవారాలు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ మురళీధర్, డాక్టర్ సిద్దార్థ, డాక్టర్ హరికృష్ణ, ఏఐజి ఆసుపత్రి మేనేజర్ నరేష్ పాల్గొన్నారు.


మూర్ఛ వ్యాధి గురించి వివరిస్తున్న ఏఐజి ఆసుపత్రి వైద్యులు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**రైతులు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మాగనూరు, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై మాట్లాడుతూ మాగనూరు మండలంలోని రైతుల సంక్షేమం కోసం బలహీన వర్గాల అభివృద్ధి కోసం నా శాయశక్తుల కృషిచేస్తానని వారన్నారు. పేదోడి ఇంటిలో ఆడపడుచుల పెళ్లిళ్లకు అయ్యే ఖర్చులు కుటుంబంపై భారము పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారినిర్వహిస్తున్నామని అన్నారు. మండలంలోని రహదారుల మరమ్మతులు, లో వోల్టేజ్ సమస్య తీర్చుట కోసం వడ్వాటు కొల్పూరు మధ్యలో ఒక సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరుగని అభివృద్ధి కార్యక్రమాలు మక్తల్ నియోజకవర్గంలో జరుగుతున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రహమతుద్దీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీశైలం,రవీందర్, కృష్ణయ్య, మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# ఇందిరమ్మ రాజ్యంలో దళితవాడల అభివృద్ధికి కృషి

**●వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో దళితవాడల అభివృద్ధితో పాటు గూడులేని ప్రతి నిరుపేదకు ఇండ్లు మంజూరు చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు భూమి పూజలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినహామీలన్నీటిని తొందరలోనే నెరవేరుస్తామని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతిని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. అంతకుముందు మానాజీపేట మల్కాపురం పర్వ తాపురం, మామిడి మాడ సల్కలాపురం అప్పారెడ్డిపల్లి, మలికినియన్‌పల్లి, అల్లమాయపల్లి, తిరుమలయ్యపల్లి, మొగుళ్ళకుంట తండాలలో సిఆర్ఆర్, ఎస్‌సిపి,ఎన్ఆర్ జిఎస్ నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు మురికి కాలువలు, పలు గ్రామాల నుండి ఇతర గ్రామాలకురహదారులను నిర్మిం చడానికి శంకుస్థాపనలు భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్‌అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, శ్యామ్ సుందర్‌రెడ్డి, సాయి చరణ్‌రెడ్డి, వాకిటి ఆదిత్య,మాజీ సర్పంచ్‌సతీష్,ఆగారం ప్రకాష్ మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.


మామిడిమాడలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

## నేడు శ్రీకురుమూర్తి గిరి ప్రదక్షణ

**మహర్షి రఘోత్తమ ఆచార్య ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి గణపతి యజ్ఞం**

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవం,పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తిస్వామి ఆలయంలో గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు విశ్వ హిందూ పరిషత్ మండల కన్వీనర్ చింతకాయల శివయ్య తెలిపారు. బుధవారం మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి ఆలయంలో సాయంత్రం మహర్షిసాధు మహారాజ్ రఘోత్తమ ఆచార్య ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి గణపతి యజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని శ్రీ కురు మూర్తి స్వామి దేవస్థాన పాలకమండలి సౌజన్యంతో ధర్మజాగరణ సమితి మరియువిశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ కురుమూర్తి స్వామి గిరి ప్రదక్షణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.


శ్రీకురుమూర్తి స్వామి ఆలయం

## భక్తులకు ఇబ్బందులు రానీయొద్దు

**వాలంటీర్లకు సూచించిన లయన్ నటరాజ్**


వాలంటీర్లతో లయన్ నటరాజ్, ఎన్టీఆర్ కళాశాల అధ్యాపక బృందం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ ఉమెన్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అన్నారు. ఎన్టీఆర్ ఉమెన్ డిగ్రీ కళాశాలలో మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు ఎన్టీఆర్ ఉమెన్ డిగ్రీ కళాశాల విద్యార్థినీలు ఎంపిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులతో స్నేహంగా మెలగాలి అన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, అనురాధ, అమీనా, ముంతాజ్, మద్దిలేటి, బాబుల్ రెడ్డి, వై ఆర్ సి కోఆర్డినేటర్, రవళి, రెడ్ క్రాస్ మేనేజర్ నరసింహ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**రాజాపూర్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ జడ్చర్ల నియోజకవర్గ యువనేత, చించోడు అభిమన్యురెడ్డి తనకు ఆదర్శమని ఆయన చేసే సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని మంగళవారం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులకు రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అభిమన్యురెడ్డి యువసేన నాయకుడు తోపు శీను పరీక్షా ప్యాడ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా తోపు శ్రీను మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువులో ముందుకు రావాలని, విద్యార్థులు మంచి చదువులు చదివి ప్రతిభ కనబరుస్తూ శ్రద్ధతో పరీక్షలు రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేయడం పట్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు యువనేత అభిమన్యు రెడ్డికి తోపు శ్రీనుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన రాజాపూర్ మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, నాయకులు లింగం, నజీమ్ బేగ్, హరికృష్ణ గౌడ్, సురేష్, వెంకట్ రాథోడ్, అన్వర్ బేగ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించాలి

◆ ఆర్వో, ఏఆర్వోలుగా నోడల్ అధికారులు
◆ జిల్లా, మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లకు

శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌గర్ బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** జడ్‌పిటిసి, ఎంపిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలకు మాస్టర్ ట్రైనర్‌లుగా నియమించిన వారు ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ నిబంధనలపై అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళ వారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్‌లు, మండల స్థాయి ట్రైనర్‌లకు జడ్‌పిటిసి, ఎంపిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులను, అర్ఓ., ఏఅర్ఓ లను నియమించినట్లు, అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులను, స్టేజ్ 1 అర్. ఓఎఅర్, ఓ,స్టేజ్ 2 అర్. ఓ లను నియమించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 15లోగా పూర్తి చేయాలని అన్నారు. మండల స్థాయి మాస్టర్ ట్రైనర్‌లు జడ్‌పిటిసి,ఎంపిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలపోలింగ్ సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణ నిర్వహించాలని అన్నారు. శిక్షణలో సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు,హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదివి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్‌పి సిఈఓ వెంకటరెడ్డి, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే ఉపేక్షించేది లేదు

మొదటి పేజీ తరువాయి భాగం..

కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఇసుకరీచ్‌లను ఆన్లైన్‌లో పొందుపరుస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇకనుంచి ఇసుకరీచ్‌లు వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులు వీధిలో ఉంటారని వివరించారు. ఇసుకరీచ్ వద్దకు చేరుకునే వినియోగదారులుముందుగా ఆన్లైన్‌లోనమోదుచేసుకున్న కూపన్లను సమర్పించాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులు కూపన్లను పరిశీలించిన తర్వాతే ఇసుక తవ్వకాలకు అనుమతిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అక్ర మ ఇసుక రవాణా జరిగితే వారి మీద అక్రమ మైనింగ్ యాక్ట్ కింద,గవర్నమెంట్ ప్రాపర్టీ ధ్వంసం కింద కేసు నమోదు చేసి జెసిపిలను (యంత్రాలు), ట్రాక్టర్లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని కలెక్టర్, ఎస్పీలు హెచ్చరించారు. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలాఇసుకను ఆన్లైన్ ద్వారా పొంది విధానాన్ని మరింత మెరుగుపరచాలని స్థానిక అధికారులకు సూచించారు. ప్రభు త్వం అమలు చేస్తున్న ఈచర్యల వల్ల ప్రజలకు అవినీతి రహితంగా ఇసుక అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్,జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అచ్చంపేట డివిజనల్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు, డి.ఎస్.పి సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, సీఐ రవీందర్, తహసీల్దార్ ప్రమీల, ఎస్ఐ వెంకట్ రెడ్డి, క్రైమ్ ఇన్స్‌పెక్టర్ శంకర్, ఆర్ఐ సుజాత పాల్గొన్నారు.

## నిత్యవసరంలో ఇంటర్నెట్ బాగమైపోయింది

**●జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల**

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** నిత్యావసరంలో ఇంటర్నెట్ భాగమైపోయిందని జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమానరుల అన్నారు. సేఫర్ ఇంటర్నెట్ డే సందర్భంగా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్‌నెట్ అనేది మనలో నిత్యావసర భాగంగా మారిందన్నారు. సోషల్ మీడియా అనేది నెట్ ద్వారానే నడుస్తుందన్నారు. ప్రపంచం లో నెట్ సేవలు నిలిచిపోతే స్టాక్ మార్కెట్, సోషల్ మీడియా, ఇతర సేవలకు ఆటంకం కల్గుతుందన్నారు. దీనికి తోడుగా సైబర్ నేరాలు కూడా జరిగే అవకాశం లేకపోలేదన్నారు. మీసేవ కేంద్రాలలో సర్టిఫికెట్‌లకై ఆన్‌లైన్ లోనే దరఖాస్తు చేసుకోవడం జరుగుతోందని అన్నారు. అలాగే మొబైల్ చేతిలో ఉంటే చాలు అన్ని రకాల సేవలు మనకు అందుబాటులో ఉన్నట్లే. మరీ ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలు, ఫుడ్ డెలివరీ, షాపింగ్, టికెటు బుకింగ్, గేమింగ్, ఎంటర్టైన్మెంట్ ఇలా ప్రతి అవసరానికి యాపులు ఉన్నాయి. ప్రతి మనిషి జీవితంలో గోప్యత ఎంతో ముఖ్యం. ఆన్‌లైన్ వినియోగం పెరిగాక ప్రతి ఒక్కరి నోటా వినిపిస్తున్న మాట. అందుకే ఆన్‌లైన్ ఖాతాకు యూజర్ నేమ్, పాస్వర్డ్ తప్పనిసరి. అయితే చాలా మంది యూజర్స్ సులువుగా గుర్తుంచుకునేందుకు పేరు,పుట్టిన తేదీ, అంకెలను పాస్వర్డ్ పెడుతుంటారు. దీంతో వాటిని బ్రేక్ చేయడం సైబర్ నేరగాళ్లకు మరింత సులువు. అందుకే పాస్వర్డ్ అక్షరాలు,అంకెలు కలయికగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ సంస్థలు సూచిస్తున్నాయి. పాస్వర్డ్ బలంగా ఉంటేనే ఆన్లైన్ గోప్యతకు భంగం వాటిల్లదని చెబుతున్నారు. ఈ సమావేశం లో కలెక్టరేట్ ఎ ఒ జయసుధ, సిడి సెక్షన్ సూపరింటెండెంట్స్ అఖిల ప్రసన్న, కళ్యాణి,ఈడిఎం విజయ్ కుమార్ సిబ్బంది, మీ సేవ ఆపరేటర్స్, ఎన్ఐసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించడంలో అవగాహన ఉండాలి

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఇంటర్నెట్ ను సురక్షితంగా వినియోగించడం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వనపర్తి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌సిబ్బంది తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ సేఫర్ ఇంటర్నెట్ డే సందర్భంగా ఐడిఓసిలోని ఎన్ఐసిహాల్లో ఉద్యో గులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రక్షిత ఇంటర్నెట్ పై అవగాహన కలిగిఉండాలని, సైబర్ ఫ్రాడ్స్ బారిన పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు. సమావేశంలో ఎన్ఐసి సిబ్బంది మురళీకృష్ణ, సంధ్యారాణి, శ్రావణ్ కుమార్, ఈడియం విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలుగనీయొద్దు

**- పోలీస్ సిబ్బందికి ఎస్పీ జానకీ సూచన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సిబ్బందికి భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ డి. జానకి సూచనలు జారీ చేశారు. వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రథోత్సవం వైభవంగా నిర్వహించ నేపథ్యంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటంతో ఎస్పీ ఆధ్వర్యంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు సిబ్బందికి ఆలయ పరిధిలోని అలివేలు మంగమ్మ ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జాతరకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిఒక్కరూఅప్రమత్తంగా విధులు నిర్వహించాలని, భక్తులతో మర్యాద పూర్వకంగా మెలగాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా మఫ్టీలో ఉండిప్రతిఒక్కరిని గమనించాలని,ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎస్పీని కలిసిన జడ్చర్ల సీఐ కమలాకర్

**జడ్చర్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బి కమలాకర్ సోమవారం రాత్రి 10గంటల తర్వాత బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈమేరకు సీఐ మంగళవారం జిల్లా ఎస్పీ డి.జానకిని మర్యాద పూర్వకంగా కలిశారు. మల్టీ జోన్2 ఐజీ కార్యాలయంలో వెయింటింగ్‌లో నుంచి జడ్చర్లకు వచ్చినట్లు తెలిపారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తిప్పడంపల్లి గ్రామానికి చెందిన కమలాకర్ 2009లో ఎస్ఐగా విధులలో చేరారు. సదాశివపేట, గజ్వేల్, మునిపల్లిలో మెదక్‌జిల్లాలో ఎస్ఐగాచేసి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ నాగర్ కర్నూల్‌లో, తొగుట సీఐగా సిద్దిపేట జిల్లాలో విధులు నిర్వహించారు. ఇదిలా ఉండగా జడ్చర్ల టౌన్ సీఐగా ఉన్న ఆదిరెడ్డి ఆకస్మికంగా బదిలీ చేయడంతో ఆయన స్థానంలో కమలాకర్ బాధ్యతలు చేపట్టారు.


ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐ కమలాకర్

## 11 ఎంపీటీసీలలో 31,410 మంది ఓటర్లు..

**మండలంలో 54 పోలింగ్ కేంద్రాలు**



పోలింగ్ కేంద్రాల జాబితాను నోటీసు బోర్డుపై ఉంచుతున్న అధికారులు

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా, మండల పరిషత్ ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధం కావడంతో మండల పరిషత్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా,ఎంపీటీసీల స్థానాలు ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. మండలంలో 11 ఎంపీటీసీలు, ఒక జడ్పిటిసి స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. 1.బండరపల్లి, 2.లాల్ కోట ,పల్లమర్రి, 3.పర్ది పూర్, గోప్యానాయక్ తండ, 4. నెల్లికొండి, సీతారాంపేట, 5. దమగ్నాపూర్, వడ్డేమాన్, చిన్న వడ్డేమాన్, 6.చిన్న చింతకుంట1, 7.చిన్న చింతకుంట ,ఎదలాపూర్ 2, 8.ఉంద్యాల, ఉంద్యాల తండా, 9. మద్దూర్, అల్లిపూర్, 10. కురుమూర్తి, 11 అమ్మాపూర్, గూడూరు గ్రామాల ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి కురుమూర్తి గ్రామానికి కొత్తగా ఎంపీటీసీ స్థానానికి కేటాయించారు. ఈ 11 ఎంపీటీసీ స్థానాలకు గాను 31,410 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 16, 212 ,పురుషులు 15 198 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలంలో 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ స్టేషన్‌లో క్షేత్ర పరిశీలన ఎంపీడీవో సుధాకర్ రెడ్డి చేశారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బహిరంగ ప్రచురణ మండల పరిషత్‌లోని నోటీసు బోర్డులో అధికారులు ఉంచారు. జిల్లా, మండల పరిషత్ ఎన్నికలకుగాను ఇప్పటినుంచే గ్రామాలలో అధికార,ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు.

## డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లో పై అభ్యంతరాల స్వీకరణ

**మాగనూరు, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రహమతుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరిగిపోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు మండల వ్యాప్తంగా మొత్తం 38 పోలింగ్ స్టేషన్లను గుర్తించడం జరిగిందని అన్నారు. మండలంలో మొత్తం 7 ఎంపీటీసీ, 1జడ్పిటిసి స్థానాలకుగాను ఎన్నికలు జరుగుతుందన్నారు. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని నోటీస్ బోర్డ్ పై ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు ఈ యొక్క పోలింగ్ స్టేషన్లపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 13వ తేదీ వరకు లిఖితపూర్వకంగా అభ్యంతరలను రాసి ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు

## భూత్పూర్ మండలంలో ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు 49 పోలింగ్ కేంద్రాలు

**భూత్పూర్,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలో త్వరలో జరిగే 10ఎంపిటీసీ,ఒక జెడ్పీటీసీ ఎన్నికలకుగాను 19గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల నిర్వహణకు మొత్తం 49 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 27334కాగా, ఇందులో మహిళా ఓటర్లు 13693 అయితే, పురుషుల ఓటర్లసంఖ్య13641గా తేల్చారు. పురుష ఓటర్ల కంటే 52మంది మహిళాఓటర్లు అధికంగా ఉన్నారు. భూత్పూర్ మండలంలోని తాటిపర్తిలో మొత్తం 2954ఓట్లు కాగా, ఇందులో 1505 మంది మహిళా ఓటర్లు, 1449 మంది పురుష ఓటర్లున్నారు. తాటికొండ-1లో మొత్తం ఓటర్లు 2481కాగా, ఇందులో 1242 కాగా, 1239 మంది ఉన్నారు. తాటికొండ-2లో 2287ఓటర్లకుగాను మహిళలు1443, పురుషులు 1144 మంది ఉన్నారు. అన్నాసాగర్‌లో మొత్తం ఓటర్లు 2520కాగా, ఇందులో మహిళా ఓటర్ల సంఖ్య 1279 కాగా, పురుషులు1241గాఉన్నారు. పోతులమడుగులో 2874ఓటర్లకుగాను మహిళలు 1435 కాగా, పురుష ఓటర్లు1439మంది ఉన్నారు. పాతమొల్గరలోమొత్తంఓటర్లు 2318 మంది కాగా, మహిళా ఓటర్లు1183కాగా, పురుషులు 1135మంది ఉన్నారు. కొత్తమొల్గరలో 2910ఓట్లుకాగా, మహిళలు 1474కాగా, పురుషులు 1436మంది ఓటర్లున్నారు. మద్దిగట్లలో మొత్తం ఓట్ల సంఖ్య 2428కాగా, ఇందులో మహిళా ఓటర్లసంఖ్య 1193మంది, పురుషులు 1235మంది ఓటర్లున్నట్లున్నారు. మండలంలోనే అత్యధికంగా ఓట్లున్న వెల్కిచర్లలో మొత్తం ఓటర్లు 3824కాగా, మహిళలు 1902, పురుషులు 1922మంది ఓటర్లున్నారు. కరివెనలో మొత్తం ఓటర్లు 2738 ఉండగా, ఇందులో మహిళలు 1337మంది, పురుషులు 1401 మంది ఉన్నట్లు ఎంపిడీఓ ప్రభాకర్ తెలిపారు.

## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** బిజెపి వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ మంగళవారం భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ ఏకాత్మ మనవతావాదాన్ని ప్రవచించి, అంత్యోదయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన మహనీయుడు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని గుర్తు చేశారు. ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ముస్లిం సంతుష్టి కరుణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలకు నిరసనగా 1951 అక్టోబర్ 21న భారతీయ జనసంఘ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తదనంతరం జనతా పార్టీ, భారతీయ జనతా పార్టీగా నేడు దేశంలో 21 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో 3 వ పర్యాయం కేంద్రంలో అధికారం చేపట్టి పండిత్ దీన్దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన పాలనతో 25 కోట్ల గ్రామీణ ప్రజలను బిపిఎల్ నుండి బయటకు తీసుకురాగలిగారని అన్నారు.

## లబ్ధిదారుల వద్దకే రేషన్



సబ్ డీలర్ రేషన్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మారుమూల పల్లెల్లోని లబ్ధిదారుల వద్దకే రేషన్ సరుకులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ మండలంలోని దాద'న్‌పల్లి, గడ్డంపల్లి, అంకంపల్లి గ్రామాల్లో నూతనంగా మంజూరైన రేషన్ సబ్ డీలర్ షాపులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ మూడు గ్రామాల ప్రజలు రేషన్ సరుకులను తీసుకునేందుకు అనుగొండ వెళ్లి ఎందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆయా గ్రామాల్లోనే నేరుగా లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేసేందుకు సభ్యులందరూ షాపులను ప్రారంభించామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి ఐదు రోజులు రిమాండ్

**లింగాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** డ్రంకెన్ డ్రైవ్ లో ఇద్దరు వ్యక్తులను ఐదు రోజులు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అప్పాయిపల్లి గ్రామానికి చెందిన రమేష్, నాగరాజు వాహనాలు తనిఖీ చేసి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించగా ఆ వ్యక్తులు మద్యం సేవించి ఉన్నారని తెలిపారు. మంగళవారం అచ్చంపేట జడ్జి ముందు హాజరు పర్చగా ఒక వ్యక్తికి 5 రోజులు రిమాండ్ కల్వకుర్తి జైలు తరలించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

**మక్తల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు, ఏఎంసి వైస్ చైర్మన్‌గణేష్ కుమార్ మంగళవారం అందజేశారు. పంచదేవపహాడ్‌కు చెందిన గోవర్ధన్ గౌడ్‌కు రూ.60వేలు, కట్ట సావిత్రమ్మ కు రూ.60వేలు, పసుపులకు చెందిన డ్రైవర్ రాములుకు రూ.60వేల విలువగల చెక్కులను ఆయన అందజేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్, నాగరాజు, శివకుమార్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు



**మద్దూర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మద్దూరు మండల పరిధిలోని దోరేపల్లి గ్రామంలో ప్రతిరోజు వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్న సంబంధిత శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమా అధికారం నిర్లక్ష్యమా అంటూ గ్రామానికి చెందిన కొంతమంది ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అంటున్నారు. మండల అధికారులకు తెలియజేసిన ఎటువంటి ప్రయోజనం లేదని వారు అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు

- **జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ బృందాలు**
- **జిల్లా ప్రజల అవసరం కొరకు మన ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే సరఫరా..**
- **వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, తహశీల్దార్లతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలో 12 ఇసుక రీచ్‌లు ఉన్నాయని,గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుకను ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. మన ఇసుక వాహనం ద్వారా కాకుండా రీచ్‌ల నుండి అక్రమంగా ఇసుక తరలించి జిల్లా ప్రజలకు, ఇతర జిల్లాలకు అధిక ధరకు అక్రమంగా రవాణా చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రీచ్‌కు ఎన్ఫోర్స్మెంట్ బృందం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్, ముగ్గురు పోలీస్ సిబ్బంది ఒక రెవెన్యూ సిబ్బందితో ఎన్ఫోర్స్మెంట్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలు రాత్రి, పగలు చూడకుండా రీచ్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి యజమాని పై కేస్ బుక్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ వాట్సాప్ గ్రూప్ పెట్టి అందులో ఆకస్మిక తనిఖీ ఫోటోలు, సమాచారం ఎప్పటికప్పుడు పెట్టాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ బృందం ద్వారా ఒక ట్రాక్టర్ పట్టుకుంటే రూ.500 టిప్పర్ పట్టుకుంటే రూ.1000 బహుమానంగా ఇస్తానని ప్రకటించారు. ప్రతి మన ఇసుక వాహనానికి జి.పి.ఎస్. ట్రాకింగ్ సిస్టం పెట్టాలని, ఒక ట్రిప్ బుక్ చేసుకొని అంతకుమించి ఇసుక తరలించిఅక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అలాంటి వాహనాలను సైతం సీజ్ చేయాలన్నారు. పెబ్బేరు మండలం రామన్నపేట, వీపనగండ్ల మండలం,తుమ్మికుంట,రీచ్‌ల నుండి ఎక్కువగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ప్రతిరీచ్ వద్ద సి.సి. కెమెరాలు, లైట్లు, ప్రచార ఫ్లెక్సీలు, పెట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ అక్రమ ఇసుక వ్యాపారం పై ఉక్కుపాదం మోపేందుకు పోలీస్ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందాయని, రెవెన్యూ అధికారులతో కలిసికట్టుగాపనిచేసి ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. మండల పోలీస్ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి జిల్లా రెవెన్యూ పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, సి.ఐలు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ, మహిళా, శిశు సంక్షేమ శాఖల భరోసా అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించడం, బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా కేసు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటుచేసుకోవడానికి వీల్లేదని, బాల్య వివాహాలకు బాధ్యులైన తల్లిదండ్రులు, బంధువులు, పూజారులు ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలనిచెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ (వీసీపీసీ) మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎంపిటిసి) ఏర్పాటు చేసి వాటినిబలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతివారం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహణ కల్పించాలని ఎస్పీ తెలిపారు. చైల్డ్ మ్యారేజ్ ప్రెవెన్షన్ అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాళ్ళ వివాహాలు చేసుకున్న ప్రోత్సహించిన అలాంటి వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందని ఎస్పీ తెలిపారు. బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 1098 అందుబాటులో ఉంటుందని, దీనిపై ప్రజల్లోఅవగాహణ కల్పించాలన్నారు. 18 ఏళ్ళ లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపైనా కేసులు నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలోడిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, డిడబ్ల్యూఓ, సుధారాణి స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, షీ టీం ఎస్సై, అంజద్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, డీసీపీఓ, రాంబాబు, భరోసా కోఆర్డినేటర్, శిరీష, సఖి కేంద్రం, భరోసా కేంద్రం డిసిపి యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

**పిఎం శ్రీకార్యక్రమంపై సమీక్ష సమావేశంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ అధికారులతో మాట్లాడుతూ పీఎం శ్రీ కార్యక్రమంలోఅమలుపరుస్తున్న పనుల గురించి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొదటి విడతగా 12 పాఠశాలలు రెండో విడతగా ఏడు పాఠశాలలు ఎంపిక అయ్యాయని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సకాలంలో ఖర్చు చేయాలని తెలియజేశారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పిఎం శ్రీ ఎంపికైన పాఠశాలలో కార్యక్రమము అమలు తీరుని జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజు ద్వారా అడిగి తెలుసుకున్నారు. పిఎం శ్రీ లో వచ్చిన నిధులను సక్రమంగావినియోగించుకోవాలని తెలియజేశారు. సంబంధిత పాఠశాలల ద్వారా ఈ కార్యక్రమానికి సంబంధించి పూర్తి వివరాలను డాక్యుమెంట్ రూపంలో తయారుచేసి రాష్ట్రానికి పంపించే విధంగా చూడమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం లో నాణ్యత పాటించాలని విద్యార్థులకు మూడవ స్లిప్ టెస్ట్ అయిపోయిన వెంబడే మళ్లీ సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు. జిల్లాలోని అందరూ ప్రధానోపాధ్యాయులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఎం. గోవిందరాజులు, ఎఫ్ఏఓ చారి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు విద్యాసాగర్, శ్రీనివాస్, రాజేంద్రకుమార్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సమక్షంలో జీపీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



జిపి ఎన్నికల ర్యాండమైజేషన్ నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమక్షంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లా రెవెన్యూ డివిజన్‌లోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ. ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓల ర్యాండమైజేషన్ జరిపారు. మాస్టర్ ట్రైనర్స్‌చే వీరికి పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్పీ సిఈఓ భాగ్యలక్ష్మి, డిపిఓ కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

- అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా.గువ్వల బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డా. గువ్వల బాలరాజు

**లింగాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** కార్యకర్తలు అధైర్య పడకుండా ఎన్నికలుఎప్పుడొచ్చిన సిద్దంగా ఉండాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని రాయవరం గ్రామంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను నేరవేర్చే విధంగా అధికారులను, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు. ప్రజలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లో రైతు బంధు, రూ.500 సిలిండర్, మహిళలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీలు, పెంచిన పింఛనులు నేరవేర్చని హామీలను ప్రజలకు వివరించాలని అన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉంటూ ప్రజల మధ్యకు వెళ్లాలని సూచించారు. అచ్చంపేటలోని ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేటీ తిరుపతయ్య, వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆనంద్‌రెడ్డి, నాయకులు సేవ్య నాయక్, కోనేటితిరుపతయ్య, రానోజీ, నాగేశ్వర్, శ్రీను యాదవ్, నర్సింహా, చందునాయక్, మద్దిలేటి, శివయ్య, తిరుపతయ్య, గోబ్రియా, జగపతి, నరేందర్, అశోక్‌రెడ్డి, శేషయ్య, పోలశ్రీను, ఎల్లేష్, హన్మంతు నాయక్, శంకర్ నాయక్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- డిఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి ఎల్లమ్మ జాతర సందర్భంగా డిఎస్పి ఎన్.లింగయ్య మంగళవారం ఉదయం లింగంపల్లి రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జాతర వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేసి పార్కింగ్ ప్లేస్‌లోనే పార్కింగ్ ఏర్పాటు చేయాలని అందుకు తగిన బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు సూచించారు. భక్తులు దర్శనం చేసుకునే సమయంలో క్యూ లైన్స్ వద్ద బారికేడ్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించాలని, జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను నియమించాలని రూరల్ ఎస్సై రాముడుకి సూచించారు. మహిళలు అమ్మాయిలను వేధింపులకు గురికాకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలు ఎవరైనా వేధింపులకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక : జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో గృహ నిర్మాణాలు చేపడుతున్న ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడోక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవరు అధికధరతో అక్రమ ఇసుక కొనవద్దని, అక్రమ వ్యాపారులను ప్రోత్సహించవద్దని సూచించారు. వెబ్ సైట్ ద్వారా తన ఫోన్ నెంబర్ తో లాగిన్ అయి అవసరమైన మేరకు మన ఇసుక వాహనం ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. ఇసుక రీచ్ సమీప దూరాన్ని బట్టి రూ.1750 నుంచి గరిష్టంగా 3750/- వరకు ఇసుక ఇంటి వద్దకే డంప్ చేయడం జరుగుతుందన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుక్ చేసుకోవడం చాలా సులువని, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కలెక్టరేట్ హెల్ప్‌లైన్ సెంటర్‌కు ఫోన్ చేయాలని ఎట్టి పరిస్థితుల్లో అక్రమ ఇసుక వ్యాపారస్తులను ప్రోత్సహించవద్దని కోరారు. జిల్లా ప్రజల అవసరార్థం 12 రీచ్‌ల ద్వారా ఇసుకనుమన ఇసుక వాహనం యాప్ ద్వారా సరఫరా చేస్తున్నామని అలాంటప్పుడు ఎక్కువ ధరకు అక్రమ ఇసుక ఎందుకు కొనుగోలు చేయాలని సూచించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** నారాయణపేటజిల్లా పరిధిలో ఇసుకాసురులప కఠినంగా వ్యవహరించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలని జిల్లా అధికారులకు అదేశించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీయోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినమైన సెక్షన్స్ కింద (పీడీపీపీ యాక్ట్, మైన్స్ యాక్ట్ ) కేసులు పెట్టడం జరుగుతుంది అని అన్నారు. ఇసుక అక్రమ రవాణా,నిరోధించేందుకు ప్రజలు డయల్ 100కుకాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా,అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల వద్ద భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

**కృష్ణ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** కృష్ణ మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో, ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులనుపంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల లబ్దిదారులకు సుమారు అర్హులైన 75 మంది కల్యాణ లక్ష్మిచెక్కులను పొందారు. ప్రభుత్వ పథకాలను అర్హులు ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు, తహసిల్దార్‌వెంకటేష్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుమల అఖండ హరినామ సంకీర్తనలో తిర్మాలాపూర్ గ్రామస్తులు

**రాజాపూర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థాన హిందు ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజాపూర్ మండలం తిర్మలాపూర్ గ్రామ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి భజన మండలి ఆధ్వర్యంలో శ్రీనివాసుని సన్నిధిలో హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి సన్నిధిలో హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. హరినామ సంకీర్తనలో పాల్గొన్న వారిలో శేరినారాయణ రెడ్డి, ఎన్నం జగదీశ్వర్, కాకర్జాల యాదయ్య,మేకల బాలయ్య, పోలేపల్లి చంద్రయ్య, పంతులు మల్లయ్య, కావలి శ్రీనివాస్, మలగల భీమయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైన డా. కోళ్ల నరసింహులు

**కోయిలకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మండలంలోని ఇబ్రహీం నగర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. కోళ్ల నరసింహులు రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికయ్యారని రాష్ట్ర విద్యా శిక్షణా సంస్థ డైరెక్టర్ రమేష్ ఉత్తర్వులను వెలువరించారు. సాయి సైన్స్ సెమినార్ కు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల హెచ్ఎం డా. కోళ్ల నర్సింలు అన్నారు. ఆహారం, పోషకాహారం విద్య అనే అంశంపై రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపిక కావడం జరిగిందన్నారు. పాఠశాల హెచ్ఎం డా. కోళ్ల నర్సింలు ఎంపిక పట్ల మండల విద్యాధికారి వెంకటాజి, మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.